క్లుప్తంగా

20 నుంచి శిక్షణ

కేతేపల్లి: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల 20వ తేదీ నుంచి 24 వరకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఆకవరం రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విధిగా హాజరుకావాలని కోరారు.

రేణుకా ఎల్లమ్మకు ఘనంగా అభిషేకాలు



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు

కనగల్: మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలతో అభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకుడు దామోదర్ అమ్మవారికి హారతి ఇచ్చి భక్తులకు ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చిట్యాల వాసికి కీర్తిరత్న పురస్కారం



పురస్కారం అందుకుంటున్న చంద్రం

చిట్యాల: సామాజిక సేవా రంగంలో చేసిన కృషికిగాను చిట్యాల పట్టణానికి చెందిన తాడూరి చంద్రం 'శ్రీ గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ' అందించే కీర్తిరత్న పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయనకు పెద్దపల్లి జిల్లా మంథనిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కీర్తిరత్న పురస్కారంతోపాటు స్వర్ణ కంకణాన్ని సాహితీ సంస్థ నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దూడపాక శ్రీధర్, పార్ల వేణుగోపాల్‌రావు, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి సదస్సును జయప్రదం చేయాలి

చండూరు : రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో నిర్వహించనున్న భూ భారతి అవగాహన సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ నాయకులు ధనుంజయ, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, పగిళ్ల శ్రీనివాస్, బండారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



సన్మానిస్తున్న జర్నలిస్టులు

నాంపల్లి : టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని శంకర్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు గాలెంక గురుపాదం అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గడ్డం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి భక్త తుకారం, గౌరవ అధ్యక్షుడిగా కే.అయోధ్య, ఉపాధ్యక్షుడిగా గాలెంక విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా నేర్ల సైదులు, ప్రచార కార్యదర్శిగా లింగస్వామితోపాటు ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కామిశెట్టి యాదయ్య, సైదులు, కోరె వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన చిట్టిపోలు ప్రశాంతి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆమె వైద్య చికిత్స ఖర్చులకుగాను ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.60 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, శిరసు ఇద్దయ్య, బోయపల్లి స్వామి, దేవరకొండ అనంతాచారి, రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్, మామిడి నగేష్, చుక్క గణేశ్, వెంకన్న, రుద్రారపు లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆయకట్టు రైతుల ఆశలు సజీవం !

- శాలిగౌరారం ప్రాజెక్టుకు జలకళ
- క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం
- పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు



నీటితో కళకళలాడుతున్న శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం: జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. మండు వేసవిలో మూసీనది ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 14 అడుగులకు చేరుకుంది. మూసీ నదిలోని వరద నీటిని శాలిగౌరారం ప్రాజెక్టులోకి రాచకాల్వ ద్వారా మళ్లించేందుకు మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా ఆయకట్టు రైతులు రెండు నెలలుగా శ్రమదానాలు చేస్తూ రాచకాల్వలో చెత్తచెదారాన్ని తొలగించారు. రైతుల శ్రమదాన ఫలితంగా ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతోంది.

శాలిగౌరారం ప్రాజెక్టుకు శతాబ్దాల చరిత్ర

శాలిగౌరారం ప్రాజెక్టును సుమారు 800 ఏళ్ల క్రితం కాకతీయ రాజులు నిర్మించారు. కానీ చెరువులోకి నీరు వచ్చేందుకు ఎలాంటి కాల్వలను ఏర్పాటు చేయలేదు. అనంతరం ఈ ప్రాంతాన్ని పాలించిన నిజాం నవాబులు షా, అలీ 1908లో శాలిగౌరారం చెరువును ప్రాజెక్టుగా తీర్చిదిద్దారు. అందులో భాగంగానే మూసీ నదిపై ప్రస్తుత రామన్నపేట మండలం పల్లివాడ వద్ద మూసీ నదికి అడ్డంగా ఆనకట్ట నిర్మాణంతోపాటు హెడ్ రెగ్యులేటర్ నిర్మించారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి శాలిగౌరారం ప్రాజెక్టు వరకు సుమారు 30 కిలోమీటర్ల రాచకాల్వ తవ్వారు. దీంతో నాటి నుంచి శాలిగౌరారం ప్రాజెక్టులోకి మూసీనది నుంచి వరద నీరు రాచకాల్వ ద్వారా చేరుతోంది.

ఐదు వేల ఎకరాలకు పైగా ఆయకట్టు..

శాలిగౌరారం ప్రాజెక్టు 1200 ఎకరాల విస్తీర్ణంలో 21 అడుగుల నీటి సామర్థ్యం కలిగి ఉంది. ప్రాజెక్టు కింద సుమారు 5వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 14 అడుగులకు చేరుకోవడం, మూసీనది ఎగువ నుంచి ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతుండడంతో మరో నెల రోజుల్లో పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకోనుంది. ప్రాజెక్టు పరిధిలో మండలంలోని శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, రామగిరి, శాలిలింగోటం, అంబారిపేట, గురుజాల, అడ్లూరు, ఊట్కూరు, బండమీదిగూడెం గ్రామాల్లోని 5 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. మండు వేసవిలోనే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడం గమనార్హం. జూన్ నుంచి అక్టోబరు నెల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వానాకాలం, యాసంగి పంటలకు ఆయకట్టుకు సాగునీరందే అవకాశం ఉంది. గత సంవత్సరం ప్రాజెక్టులో సరిపడా నీరులేక సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయకట్టు రైతులకు ఈ సంవత్సరం ఇక సాగునీటి కష్టాలు తీరనుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎగువ భాగం వినియోగం నిలిచిపోవడంతో...

మూసీనదిపై ఎగువ భాగంలో నిర్మించిన ఆనకట్టల్లో శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చేందుకు పల్లివాడ వద్ద నిర్మించిన ఆనకట్ట చివరిది. పల్లివాడ ఆనకట్టకు ఎగువ భాగంలో అసిఫ్‌నహర్, భీమలింగం, ధర్మారెడ్డి, బునాదిగాని, పిల్లాయిపల్లి, బాచారం ఆనకట్టలు ఉన్నాయి. ఈ ఆనకట్టల వద్ద మూసీనదికి ఇరువైపులా ఉన్న కాలువల పరిధిలో నీటి వినియోగం తగ్గడంతో మూసీనది ప్రవాహం నేరుగా పల్లివాడ ఆనకట్టమీదుగా మూసీనదిలోకి ప్రవహిస్తోంది. పల్లివాడ ఆనకట్ట వద్ద ఉన్న హెడ్‌రెగ్యులేటర్ నుంచి శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వలోకి నీటిని మళ్లించడంతో వరదనీరు శాలిగౌరారం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది.

అలుగు పోస్తున్న అనుసంధాన చెరువులు

శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే ప్రధాన రాచకాల్వకు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాలకు చెందిన పలు చెరువులు, కుంటలు అనుసంధానమై ఉన్నాయి. రాచకాల్వ ద్వారా వస్తున్న వరద నీరు నేరుగా ఆయా చెరువుల్లోకి మొదటగా చేరడంతో చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండాయి. అదేవిధంగా మండలంలోని ఎన్‌జీ కొత్తపల్లికి చెందిన కందికుంట, గారెకుంట చెరువులు కూడా పూర్తిస్థాయిలో నిండి అలుగులు పోస్తుండడంతో ఆ వరద నీరు నేరుగా శాలిగౌరారం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి నీరు చేరుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రమదానంతోనే వరద నీరు చేరింది



రెండు నెలలకుపైగా రైతులు రాచకాల్వ వెంట శ్రమదానం చేస్తూ కాల్వలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని పూర్తిగా తొలగించి ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చేవిధంగా పాటుపడ్డారు. నేడు శాలిగౌరారం ప్రాజెక్టు జలకలను సంతరించుకోవడం రైతుల శ్రమదాన ఫలితమే.

-చామల వెంకటరమణారెడ్డి, రైతు, రామగిరి

రైతులకు సాగునీటి కష్టాలు తీరినట్లే



వర్షాకాలం ముందే ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు తీరినట్లే. ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చే రాచకాల్వను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తే ఆయకట్టుకు సాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తీరుతాయి.

-కంది సైదులు, రైతు, శాలిగౌరారం

నిత్యం పర్యవేక్షణ చేస్తున్నాం



శాలిగౌరారం ప్రాజెక్టును వర్షాకాలానికి ముందే నింపాలన్నది లక్ష్యం. రైతులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నిత్యం రాచకాల్వ వెంట పర్యవేక్షణ చేస్తున్నాం. వానాకాలం పంటకు సకాలంలో నీటి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం.

-సత్యనారాయణ, ఇరిగేషన్ డీఈ, శాలిగౌరారం ప్రాజెక్టు

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : విద్యుత్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మేడే వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, గుగులోతు పాండు, మాద పద్మ, సమ్మెటి వెంకన్న, శ్రీనివాస్, పూసోజు రవికుమార్, గోశిక ఉమాపతి తదితరులు ఉన్నారు.

మెట్రో డీలక్స్ బస్‌లను అడ్డుకున్న అధికారులు

చిట్యాల: దిల్‌సుఖ్‌నగర్ నుంచి చిట్యాలకు నడిచే హయత్‌నగర్ ఆర్‌టీసీ డిపోకు చెందిన మెట్రో డీలక్స్ బస్సులను చిట్యాల ఆర్‌టీసీ బస్‌స్టేషన్‌లో నల్లగొండ, నార్కట్‌పల్లి ఆర్‌టీసీ అధికారులు ఆదివారం అడ్డగించి రెండు గంటలపాటు నిలిపివేశారు. ఈ బస్సు సర్వీసులు తమ రీజియన్ పరిధిలోకి రాని కారణంగా తమ డిపోలకు ఆదాయం తగ్గిపోతోందని చిట్యాల బస్‌స్టేషన్‌లో ఉదయం ఏడు గంటలకు రెండు గంటలపాటు బస్సును నిలిపివేశారు. అనంతరం పంపించి వేసి ఇకపై ఈ బస్ సర్వీస్‌లు కొనసాగించవద్దని హయత్‌నగర్ ఆర్‌టీసీ డిపో అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని చిట్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు వెంటనే నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం .. ఆర్‌టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి బస్సు సర్వీస్‌లను యాథావిధిగా కొనసాగించాలని సూచించారు. దీంతో ఆర్టీసీ మెట్రో డీలక్స్ బస్సులు ఆదివారం కొనసాగాయి.

ఎట్టకేలకు గుండ్లోరిగూడెం బీటీ రోడ్డు పూర్తి



గుండ్లోరిగూడెం బీటీ రోడ్డు

మునుగోడు: మండలంలోని గుండ్లోరిగూడెం బీటీ రోడ్డు పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఆ గ్రామానికి పక్కా రోడ్డు లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు ప్రతి వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు జమస్థాన్‌పల్లి ఎక్స్ రోడ్డు నుంచి గుండ్లోరిగూడెం గ్రామం వరకు ఉన్న 1424 మీటర్ల రోడ్డుకు రూ.కోటి 15 లక్షల నిధులను ఏడాదిన్నర క్రితం మంజూరు చేయించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టకుండా ఆలస్యం చేశాడు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఆ పనులను పూర్తిచేయించారు. దీంతో ఆ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తైక్వాండోలో జాతీయ స్థాయిలో సత్తా చాటాలి



క్రీడాకారులతో నిర్వాహకులు

నల్లగొండ టూటౌన్: జిల్లాకు చెందిన క్రీడాకారులు తైక్వాండో పోటీల్లో రాణించి జాతీయ స్థాయిలో సత్తా చాటాలని తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ చీఫ్ ఎగ్జామినర్ జానకిరామ్ అన్నారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఓల్డు విద్యా గ్రామర్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్టు ప్రమోషన్ పోటీల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. తైక్వాండో పోటీల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు క్రీడాకారులు పట్టుదల, క్రమశిక్షణతో నిరంతర శిక్షణ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు యూనిస్ కమాల్, అంబటి ప్రణీత్, నసీరుద్దీన్, సరయు, పవన్ కళ్యాణ్, రేష్మాగౌడ్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

శాలిగౌరారం: మండలంలోని గురుజాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2008–09 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు కర్ణాకర్, నర్సిరెడ్డి, వాసు, రామ్మోహనాచారి, యూసూబ్‌అలీ, ఖాజాలను పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

శాలిగౌరారం: మండల కేంద్రంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం మరమ్మతు పనుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీధర్ తెలిపారు. భైరవునిబండ, వంగమర్తి, వల్లాల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని భైరవునిబండ, ఎన్‌జీ కొత్తపల్లి, రామాంజాపురం, మనిమద్దె, వంగమర్తి, చిత్తలూరు, మాధారంకలాన్, ఇటుకులపహాడ్, వల్లాల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిరుపయోగంగా మంచి నీటి ట్యాంకులు



మామిడాలలో మినీ వాటర్ ట్యాంకు

తిప్పర్తి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో రెండు నుంచి మూడు మినీ వాటర్ ట్యాంకులు జీఎస్ఎల్‌ఆర్ ట్యాంకులను నిర్మించి అందులో కృష్ణా జలాలను నింపి ప్రజల దాహార్తిని తీర్చేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మిషన్ భగీరథ పథకం ప్రారంభించడంతో మినీ వాటర్ ట్యాంకుల వాడకం మానేశారు. దీంతో గ్రామాల్లో ప్రజల అవసరాలకు నీటి కొరత ఏర్పడుతోంది. మినీ ట్యాంకులను మరమ్మతులు చేసి వాటిని ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లయితే భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ఈ ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేయవచ్చని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు



సరంపేట గ్రామం వద్ద మూలమలుపు



మర్రిగూడలో మూలమలుపు



శివన్నగూడలో..



మేటిచందాపురం(ఇందుర్తి) శివారులో..

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారుల మూలమలుపులు ప్రమాదకరంగా ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని గ్రామాల్లో మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మర్రిగూడ మండలంలోని సరంపేట, మర్రిగూడ, శివన్నగూడ, మేటిచందాపురం(ఇందుర్తి) గ్రామాల్లోని రహదారుల మూలమలుపులు వద్ద ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ప్రయాణికులు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

మధుసూదన్‌రెడ్డికి నివాళి

మునుగోడు: మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిర పూలమ్మ ఫౌండేషన్ సభ్యుల తండ్రి వెదిర మధుసూదన్‌రెడ్డి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మధుసూదన్‌రెడ్డి కుమారులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించి మధుసూదన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వెదిర మేఘారెడ్డి, విజయేందర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్‌రెడ్డి, సురిగి నర్సింహ గౌడ్ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

నకిరేకల్ : భూదాన్‌పోచంపల్లికి చెందిన చేరాల హిందూజా (20) లివర్ ఇన్ఫెక్షన్ కామెర్ల వ్యాధితో బాధపడుతూ నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె తండ్రి లక్ష్మీనారాయణ రెండేళ్ల క్రితం మృతి చెందాడు. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం హిందూజా చికిత్స నిమిత్తం ఆమె తల్లి మహేశ్వరికి రూ.15,200 అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, బొజ్జ అనిల్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా రేషన్ డీలర్ల ఎంపిక పరీక్ష

మిర్యాలగూడ : మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 రేషన్ దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకు గాను ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో పరీక్షను నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ పరిశీలించారు. 30 దుకాణాలకు 336మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 305 మంది హాజరై 31మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

పాల్వాయి చెన్నారెడ్డికి ఎమ్మెల్సీ పరామర్శ

మునుగోడు: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి మోకాళ్ల శస్త్ర చికిత్స చేయించుకుని మునుగోడులోని ఆయన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. చెన్నారెడ్డిని ఆదివారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఈదులకంటి కైలాస్‌గౌడ్, గోసుకొండ లింగయ్య ఉన్నారు.



చెన్నారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సత్యం

లక్ష్మమ్మకు చిరుమర్తి పరామర్శ..

నకిరేకల్ : పట్టణంలోని వీటీ కాలనీలో దొంగల దాడిలో గాయపడిన పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు తల్లి లక్ష్మమ్మను ఆదివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు తదితరులు ఉన్నారు.



లక్ష్మమ్మను పరామర్శిస్తున్న చిరుమర్తి లింగయ్య

'చలో ఖమ్మం' కరపత్రం ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : గిరిజన హక్కుల సాధనకు జూన్ 8న ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభ కరపత్రాన్ని మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్‌నాయక్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోర్‌బోలి భాషను అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ భాషను కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. ఈ రిజర్వేషన్‌ను 7.5 శాతం నుంచి 14శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవు దినంగా ప్రకటించాలన్నారు.